www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 6 మార్చి 2023

5

తూర్పుగోదావరి

స్పందన అర్జీలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజలు నుంచి స్పందన అర్జీలను తీసుకోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. డివిజన్, మండల స్థాయి, గ్రామ సచివాలయాల్లో అధికారులు, సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. కలెక్టరేట్ నుంచి మండల స్థాయిలో జరిపే స్పందన కార్యక్రమాన్ని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలిస్తామని తెలిపారు. అన్ని మండలాల్లో, గ్రామ, వార్డ్ సచివాలయాల్లో యథావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలను ఉదయం 10 నుంచి 1 గంట వరకు స్వీకరిస్తారని తెలిపారు.

ఉపాధిపై అదనపు భారం

- మేట్లకు అలవెన్సులు లేక ఇబ్బందులు
- కొత్త నిబంధనలతో అగచాట్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి హామీ పథకంలో కొత్త నిబంధనల కారణంగా మేట్లపై అదనపు భారం పడుతోంది. నూతన సాఫ్ట్‌వేర్ విధానంపై పూర్తిస్థాయి అవగాహన లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కూలీలకు అరకొర ఉపాధి పనులే దక్కుతున్నాయి. జిల్లాలో 300 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2.96 లక్షల జాబ్ కార్డులను మంజూరు చేశారు. ఇందులో 5.26 లక్షల మంది కూలీలుగా నమోదయ్యారు. 1.31 లక్షల జాబ్‌కార్డులకు సంబంధించి 1.95 లక్షల మంది పనులను సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం కొత్త నిబంధనలను తెచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసి) సాఫ్ట్‌వేర్‌ను అమలు చేస్తోంది. ఇప్పటికే వేసవిలో అమలు చేసే సమ్మర్ అలవెన్సులకు కోత విధించిన విషయం విదితమే. తాజాగా మేట్లకు అందించే అలవెన్సులకు సైతం కోత విధించినట్లు తెలుస్తోంది. ఫలితం స్వంత ఖర్చులు వెచ్చించాల్సి వస్తుందని మేట్లు వాపోతున్నారు.

కొత్త సాఫ్ట్‌వేర్‌లో పొందుపర్చని అలవెన్సులు

గతంలో ఒక మేట్ పరిధిలో పది నుంచి 20 మంది సభ్యులుగా గ్రూపు పనిచేసే వారు. ప్రస్తుతం కొత్త గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలను మాత్రమే మేట్లుగా నియమించారు. ఒక్కొక్కరికీ 50 కుటుంబాల బాధ్యతను అప్పగించారు. గ్రూపు సభ్యుల హాజరు, తదితర అంశాలను పర్యవేక్షిస్తూ మొబైల్ ద్వారా మస్తర్లు వేయాలి. సెల్‌ఫోన్లు ఇవ్వకపోవడంతో సొంత ఫోన్లనే వినియోగిస్తున్నారు. గతంలో 20 మందికి పని కల్పిస్తే సరిపోయేది. ఒక్కో కూలీకి రూ.3 చొప్పున మేట్లకు కమీషన్ ఇచ్చేవారు. టెంట్‌కు రూ.10, ప్రథమ చికిత్స కిట్ ఏర్పాటు చేస్తే రూ.3 ఇచ్చేవారు ఇప్పుడు అదేమీలేదు. 50 కుటుంబాలంటే 120 మందికి పైబడి కూలీలకు పని చూపించి, చేయించి ప్రభుత్వానికి స్మార్ట్‌ఫోన్ ద్వారా పంపించేందుకు మేట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌లో మేట్ సిస్టమ్ లేదు. క్షేత్ర సహాయకులకు ఒకరు సహాయకునిగా పనిచేస్తారు. వారు సెల్ ద్వారా మస్తరు పంపిస్తారు. మళ్లీ ఫీల్డు అసిస్టెంట్ మస్తరు వేయాల్సిందే. ఉపాధి హామీ కూలీలకు మూడేళ్లుగా పరికరాలు ఇవ్వడం లేదు. దీంతో వారే సొంతంగా కొనుగోలు చేసుకుంటున్నారు. వీటి కోసం ఒక్కొక్కరు రూ.350 నుంచి రూ.500 వరకు చెల్లిస్తున్నారు.

సమ్మర్ అలవెన్సులకు మంగళం

గతంలో ఫిబ్రవరి మొదలుకొని జూన్ వరకూ 5 నెలల పాటు దశల వారీగా 10 నుంచి 50 శాతం వరకూ సమ్మర్ అలవెన్సులను మంజూరు చేసేవారు. గతేడాది నుంచి సమ్మర్ అలవెన్సులకు మంగళం పలికారు. దీంతో చేసిన పనికి మాత్రమే కూలి విడుదల అవుతోంది. తాజాగా మేట్లకూ అలవెన్సుల కోత విధించటంతో అదనపు భారం పడుతోంది. నిబంధనల ప్రకారం కూలీల వేతనాలకు 60 శాతం, సామగ్రి 40 శాతం నిధులు వెచ్చించాలి. పరిపాలనా ఖర్చుల కింద ఆరు శాతం మించకుండా చూసుకోవాలి. గతంలో సామగ్రి నిధులతో కూలీలకు పార, పలుగు, తట్టలు, నీడ కోసం టెంట్లు, ప్రాథమిక చికిత్స కిట్లు కొనుగోలు చేసి అందించారు. మూడేళ్లకుపైగా పరికరాలు కొనుగోలుకు అనుమతి ఇవ్వడం లేదు. దీంతో కూలీలే సొంత డబ్బులతో వాటిని కొనుగోలు చేసుకుంటున్నారు.

కూలితో పాటే అలవెన్సులు జమ

ఉపాధి పనులు చేసే కూలీలకు కూలితో పాటే పలుగు, పార, ఇతర ఖర్చులకు అలవెన్సులు జమ చేస్తున్నాము. ప్రథమ చికిత్స సంబంధించిన అలవెన్సులు సచివాలయంలో బిల్లు పెట్టుకొనే వెసులుబాటు ఉంది. ఉపాధి కల్పనలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వేసవి ప్రభావం లేని సమయంలో పనులు కేటాయిస్తున్నాం. దీంతో గతంలో ఇచ్చినట్లుగా సమ్మర్ అలవెన్సులు విడుదల చేయటం లేదు.

- రాంగోపాల్ డ్వామా పీడి, తూర్పుగోదావరి జిల్లా.

సిఎం సహాయ నిధి నుంచి సాయం



సాయం అందిస్తున్న మంత్రి వనిత

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు రూ.5 లక్షల మేర ఆర్థిక సహాయం అందించినట్లు హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, అర్హులైన పేద, నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన జగనన్నకే చెల్లిందని పేర్కొన్నారు. అనారోగ్య కారణాల వల్ల వైద్య ఖర్చులు చేసిన ఆయా పేద కుటుంబాలకు చేదోడుగా నిలిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కొవ్వూరు పట్టణానికి చెందిన మట్టే సీతారామాంజనేయులుకు సర్జరీ నిమిత్తం రూ.మూడు లక్షలు, తాళ్లపూడి మండలం వేగేశ్వరపురానికి గ్రామానికి చెందిన నామన శివసాయి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.రెండు లక్షల చెక్కు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యంతోనే కుటుంబ సౌభాగ్యం

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమాజంలో మహిళల ఆరోగ్యంతోనే కుటుంబ సౌభాగ్యం ఏర్పడుతుందని కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మారథాన్ సైకిల్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు దైనందిన జీవితంలో భాగంగా సైక్లింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఇది ఏరోబిక్ వ్యాయామం కాబట్టి మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుందన్నారు. గుండెకు ఆక్సిజన్ కలిగిన రక్తాన్ని సరఫరా చేయడానికి సైక్లింగ్ ఉపయోగపడుతుందన్నారు. తద్వారా ఇది వేగంగా పని చేస్తుందన్నారు. సైకిల్ తొక్కడం వల్ల రక్తనాళాలు, ఊపిరితిత్తులు కూడా బాగా పని చేస్తాయని చెప్పారు. డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 1 నుచి 8వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ రికార్డ్ చేసి పిసిపిఎన్‌డిటి ఆంధ్ర ఈస్ట్ గోదావరి ట్విట్టర్ అకౌంట్లో పోస్ట్ చేస్తామన్నారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినన్ని అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా ఏర్పాటు చేస్తామన్నారు. సోమవారం స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్ నిర్వహిస్తామని, అందుకు సంబంధించి 22 మందితో కూడిన ప్రత్యేక వైద్య బందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఇంచార్జ్ డాక్టర్ సుధాకర్, ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ గురు ప్రసాద్, డిఎన్ఎమ్ఒ డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ రాజీవ్, ఎంహెచ్ఒ డాక్టర్ వినూత్న, ఎంపిహెచ్ఒ నాగు పాల్గొన్నారు.

ఆర్‌పిఎల్ క్రీడాకారులు రాణించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ప్రీమియర్ లీగ్‌లో క్రీడాకారులు ఉన్నతంగా రాణించాలని సినీ నటుడు, హీరో సంపూర్ణేష్ బాబు ఆకాంక్షించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన మాస్టర్ బ్లాస్టర్, వైజాగ్ క్రికెట్ పాంథర్స్ జట్ల క్రీడాకారులను సంపూర్ణేష్ బాబు కలుసుకున్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు అజ్జరపు వాసు, కుంచే శేఖర్ క్రీడాకారులను ఆయనకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా క్రికెట్ల మధ్య టాసును వేశారు. అనంతరం కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు బివిఎన్ రెడ్డి, ఎల్ఐసి యూనియన్ నాయకులు సమ్మతం గన్నయ్య, విజ్జిన మధు, చెక్క నవీన్, ప్రసన్న పాల్గొన్నారు.

చట్టాలపై అందరికీ అవగాహన అవసరం

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, ప్రతినిధులు

ప్రజాశక్తి-గోపాలపురం

మహిళల అభ్యున్నతికి వారి హక్కుల పరిరక్షణకు రూపొందించిన ప్రత్యేక చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్యానల్ అడ్వకేట్ జానపాటి చంద్రశేఖర్, అడ్వకేట్ పి.తారా కుమారి అన్నారు. ఆదివారం గోపాలపురం మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ప్రిన్సిపల్ ఎంఎస్.సాయినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాల్లో భాగంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండేందుకు న్యాయవిజ్ఞాన సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు రూపొందించారని చెప్పారు. బాలికలపై జరిగే వేధింపులు, గహహింస, మెయింటెనెన్స్, ఇతర సమస్యలపై ఉచిత న్యాయ సహాయం పొందాలని అన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే పౌరులు తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. బాలికలు, మహిళలు ఆపద సమయంలో ఎలా ఎదుర్కోవాలి, సమస్యలను పోలీసులకు ఎలా ఫిర్యాదు చేయాలి, దిశ యాప్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవా సంస్థ అందిస్తున్న సేవలను విశ్లేషిస్తూ అందరూ వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎల్‌విజె.రత్న కిషోర్, పాఠశాల ఉపాధ్యాయులు టి.సౌందర్య, శ్వేత, సుబ్బలక్ష్మి, రజిని పాల్గొన్నారు.

విజిలెన్స్ ఆధ్వర్యాన పలుచోట్ల తనిఖీలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కొనుగోలు చేసే వస్తువుల్లో తూనిక లేదా కొలత విషయంలో నాణ్యమైన వస్తువులను పొందటం వినియోగదారుల హక్కని విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్‌బి.బాగ్చి పేర్కొన్నారు. ఆదివారం విజిలెన్స్ ఎస్‌పి పివి.రవికుమార్ ఆధ్వర్యాన విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ అధికారులు మూడు బందాలుగా ఏర్పడి చికెన్, మటన్, చేపల షాప్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువులపై ముద్రించిన ధర కంటే ఎక్కువ ధరకు, తూనిక, కొలతల్లో వ్యాపారులు వినియోగ దారులను మోసం చేస్తున్నట్లు రుజువువైతే ఆ వర్తకదారునిపై చర్యలు తీసుకొనివిధంగా వినియోగదారులు పిర్యాదు చేయాలన్నారు. తూనికలు-కొలతల విషయంలో మోసపోయినట్టు భావించినప్పుడు స్థానిక లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. వ్యాపారి మోసగిస్తున్నట్లు నిరూపణ అయితే ఆ వ్యాపారికి జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించే అవకాశం ఉందన్నారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి పి.ముత్యాలనాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్లు సత్యకిషోర్, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్స్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'

నిర్మాణాలు కుదరదయ్యా..

ఏమైనా కూల్చివేతలు ఉంటే చెప్పండి..!!

శిబిరంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ట్రై ఓ డెంట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

ఉభయ గోదావరి జిల్లాలో అనేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ట్రైఓడెంట్ ఆసుపత్రి సేవలు అభినందనీయమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అన్నారు. ఆదివారం కడియం సాయిబాబా గుడి వద్ద ఆసుపత్రి అధినేత డాక్టర్ అయ్యల భారతి నేతత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 200 మంది రోగులు ఉచిత వైద్య సేవలు పొందారు. వారికి ఉచితంగా మందులు, పేస్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భారతి మాట్లాడుతూ గుర్తించిన రోగులకు, మెరుగైన వైద్య సేవలను తమ ఆసుపత్రి ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యల గోపి, కొత్తూరి బాల నాగేశ్వరరావు, మార్ని తమ్మయ్య, కొత్తూరు వేణు, మార్ని నారాయణరావు, జి.తాతబ్బాయి పాల్గొన్నారు.

మధురపూడి ఎయిర్‌పోర్టుకు చంద్రబాబు

ప్రజాశక్తి -కోరుకొండ

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి మధురపూడి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. వరుపుల రాజాకు నివాళులు అర్పించేందుకు ఆయన ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గంలో ప్రత్తిపాడు బయలుదేరి వెళ్ళారు. చంద్రబాబు వెంట ఎంఎల్ఎలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎంఎల్ఎలు బండారు సత్యనారాయణమూర్తి, వర్మ, వనమాడి కొండబాబు బయలుదేరి వెళ్లారు.

ధవళేశ్వరం పిహెచ్‌సిలో 'హెల్దీ విమెన్'

ప్రజాశక్తి - ధవళేశ్వరం

స్థానిక పిహెచ్‌సిలో డాక్టర్ కె.సుధాకర్ ఆధ్వర్యాన ఆదివారం హెల్తీ విమెన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు దినచర్యలో భాగంగా నడక, సైక్లింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయాలన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలు ఆపాలి

ప్రజాశక్తి- గోకవరం

మండలంలో మట్టి అక్రమ తవ్వకాలు ఆపాలని ఆపాలని టిడిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్ చేశారు. వీరలంకపల్లిలోని 86 ఎకరాలు రాజు చెరువులో అక్రమంగా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తుండగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం అడ్డుకున్నారు. గతంలో ఇదే చెరువులో అనేకమార్లు మట్టిని తరలించుకుపోతుంటే అడ్డుకున్నామని తెలిపారు. దీనిపై మౌనంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొంగారపు రాజు, జక్కల చిన్ని, కొల్లపు చంటి, కొల్లపు చందు, ఇజిన వెంకటేష్, వడ్లపాటి పవన్, ఇసుకపాటి కిషన్, పినిపే అభి, కొల్లపు సురేష్, గునిపే కిరణ్ పాల్గొన్నారు.

బాలుని వైద్యానికి రూ.30 వేల సాయం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం హైస్కూల్ రోడ్డులోని బాలుడు పొట్నూరి అక్షయ్ రామ్ ఆరోగ్య పరిస్థితి బాగోలేనందున అతడి తల్లిదండ్రులు పేదలు కావడంతో శివ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా రూ.30 వేల సాయం అందించారు. ఎంపిపి సుంకర శ్రీవల్లివీరబాబు ఈ సాయాన్ని అక్షయ్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల పరిశీలకునిగా అనపర్తి

ప్రజాశక్తి-పెరవలి

కానూరుకు చెందిన టిడిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి అనపర్తి వెంకటనారాయణ (జయ) కడప, రాయచోటి ఎంఎల్‌సి ఎన్నికల్లో పరిశీలకునిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి నేతత్వంలో ఆదివారం ఆయన ఇంటింటికీ వెళ్లి విస్తత ప్రచారం నిర్వహించారు.

8న మహిళలకు కాన్సర్ పరీక్షలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం రాజమండ్రి ఆబ్ స్ట్రెట్రిక్ అండ్ గైనికాలజి సొసైటీ ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం కంబాల చెరువు మెయిన్ గేటు నుంచి పుష్కర్ ఘాట్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మార్చి 8న అన్ని గైనిక్ హాస్పిటల్స్‌లో ఉచితంగా కాన్సర్ నిర్ధారణ పరీక్షలు, బ్రెస్ట్ స్కానింగ్ వంటివి నిర్వహిస్తామని తెలిపారు. ఐఎంఎ మహిళా విభాగం రాజమండ్రి ప్రెసిడెంట్ డాక్టర్ కస్తూరి విజయలక్ష్మి, డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ అనసూరి ప్రియాంక, డాక్టర్ చంద్రిక, డాక్టర్ దేవిశ్రీ మురారి, డాక్టర్ పద్మజ, డాక్టర్ దివ్య, డాక్టర్ చిట్టి సుధ, డాక్టర్ వై.సునీత, డాక్టర్ డి.లక్ష్మి, డాక్టర్ స్పందన, డాక్టర్ కె.హారిక పాల్గొన్నారు.

యువతను మభ్య పెట్టేందుకు విశాఖ సమ్మిట్

సమావేశంలో మాట్లాడుతున్న నాదెండ్ల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైజాగ్‌లో రెండు రోజులు పాటు జరిగిన పెట్టుబడుల సమావేశాలు యువతను మభ్యపెట్టే విధంగా ఉన్నాయని, మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశాలకు సుమారు రూ.170 కోట్ల ప్రజాధనం ఖర్చు పెట్టారని జనసేన పార్టీ పిఎసి అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఇటీవల మరణించిన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఆయన ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ అధ్యక్షతన స్థానిక జెఎన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గతంలోనే స్థాపించిన పరిశ్రమలను కూడా ఎంఒయులను విశాఖ సమ్మిట్ ఖాతాలోకి నెట్టేశారన్నారు. జిందాల్ స్టీల్ ఫ్యాక్టరీతో రెండున్నరేళ్ల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయు చేసుకుందని, ఇప్పుడు మళ్లీ ఎంఒయులో పరమార్థం ఏమిటో అర్థం కావడం లేదు. ప్రభుత్వంలో నిజాయితీ చిత్తశుద్ధి లేవనడానికి ఇదే నిదర్శనమన్నారు. కోడిగుడ్లను కూడా సీ ఫుడ్‌లో కలిపేసిన ఘనత వైసిపికే దక్కుతుందని ఎద్దేవాచేశారు. రాజధాని లేని రాష్ట్రం నాయకత్వం లేని ముఖ్యమంత్రి ఇది మన ప్రస్తుత పరిస్థితన్నారు. గ్లోబల్ సమ్మిట్ బూటకమని, అంకెల గారడీతో ప్రజలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిన వైనం త్వరలోనే బయటపడుతుందన్నారు. ఈ సమావేశంలో పంతం నానాజీ, అత్తి సత్యనారాయణ, వై.శ్రీనివాస్, మేడా గురుదత్ ప్రసాద్, చెరుకూరి రామారావు, వేగుళ్ల లీలాకృష్ణ, పాల్గొన్నారు.

అయ్యప్ప సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గానికి సంబంధించి అత్యధికంగా 1450 జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదుకు విశేషంగా పాటుపడిన రత్నం అయ్యప్ప కషి అభినందనీయమని జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని బుర్రిలంకలో రత్నం అయ్యప్పకు చెందిన ఎకెఎస్‌వి నర్సరీలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సభ్యత్వ నమోదు సమావేశంలో నాదెండ్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక క్రియాశీలక సభ్యులు కలిగిన జిల్లాగా తూర్పు గోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలవడం అత్యంత విశేషంగా భావిస్తున్నామన్నారు. కందుల దుర్గేష్ సారథ్యంలో పార్టీని మరింత అభివద్ధి ప్రథంలో నడిపించేందుకు జనసైనికులు చేస్తున్న కషి అభినందించదగ్గ విషయమన్నారు. అనంతరం రత్నం అయ్యప్పకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి సభ్యులు పితాని బాలకృష్ణ, ముత్తా శశిధర్ పాల్గొన్నారు.

పింఛన్లు, స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్‌కెవిటి కళాశాల ఆనంద గార్డెన్స్‌లో అధ్యక్షుడు సేనాపతి సత్తిబాబు అధ్యక్షతన వృద్ధులకు పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. రీజియన్ కౌన్సిలర్-7 వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా-1 వాకర్ సూరపురెడ్డి తాతారావు ముఖ్య అతిథిలుగా వచ్చిన రీజియన్-5 చైర్‌పర్సన్ నూలు నాగలక్ష్మి, డి.పద్మ, బాబాజీ, ఎన్‌డిబిఎస్.సింగ్, స్వాతి టిఫిన్స్ అధినేత పామర్ల సత్యనారాయణ, శ్రీదేవి స్వీట్స్ గట్టుపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. సెక్రటరీ గుబ్బల గంగాభవాని మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ మహిళలు ఈ క్లబ్ కి ఎంతగా సహకరిస్తున్నారో వివరించారు. ముఖ్య అతిథుల ద్వారా 80 మంది వృద్ధులకు రూ.400 చొప్పున వద్ధాప్య పింఛన్లు, ఎటి బాలాజీ దంపతులు వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బలస నాగేంద్రబాబుకు క్లబ్ తరపున రూ.5000 ఉపకార వేతనం అందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా క్లబ్ తరపున మహిళలకు సత్కరించారు. రిటైర్డ్ లెక్చరర్ జి.బాలసరస్వతి వృద్ధులందరికీ అల్పాహారాన్ని అందించగా, రిటైర్డ్ లెక్చరర్ గణపతిరావు స్వీట్, హాట్ అందించారు. ఈ కార్యక్రమంలో పామర్తి గోపాలరావు, గీసాల బాపూజీ, బొల్లా సత్తిబాబు, అనసూరి శ్రీనివాస్, మావూరి రామకష్ణ, లంకే శ్రీదేవి, యు.కాశీ విశ్వనాథం, మొగల్తూరు దుర్గ, కె.రామినాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగాభవానీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

తోటలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల పరిధిలోని బయ్యవరం రెవెన్యూ పరిధిలోని కొండ ప్రాంతంలో గల జీడి మామిడి తోటలో ఆదివారం అగ్నిప్రమాదం జరిగింది. సుమారు 25 ఎకరాల్లో ఈ ప్రమాదం జరగడంతో పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. కొవ్వూరు అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ ఎండి అలీ బేగ్ సిబ్బందితో మంటలను అదుపు చేశారు. ప్రమాదం ఎలా జరిగింది పంట నష్టం వివరాలు అధికారులు తెలియజేయాల్సి ఉంది.

శ్రీరామనవమికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - ధవళేశ్వరం

కడియం మండలం వేమగిరిలో అతి ప్రాచీన శ్రీరామాలయం వద్ద రాబోవు శ్రీరామనవమికి పౌండర్ ట్రస్టీ కొత్తూరి సుబ్బరాజు వంశస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఏరాట్లు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 18న విఘ్నేశ్వర ఆరాధన, పందిరిరాట ముహూర్తం ఉంటాయని కొత్తూరి నాగేశ్వరరావు, కొత్తూరు రంగారావు, కొత్తూరి సూర్యనారాయణ, కొత్తూరి నాగేశ్వరరావు, కొత్తూరి శ్రీనివాస్, కొత్తూరి భాగ్యరాజ్, కొత్తూరి సాయి, కొత్తూరి సూర్య భాస్కర్, కొత్తూరి వంశస్తులు తెలిపారు.

క్షతగాత్రులకు ఎంపీ పరామర్శ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కోరుకొండ లక్ష్మీ నారసింహ స్వామి రథోత్సవంలో గాయపడిన యువకులను ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదివారం పరామర్శించారు. రాజమండ్రి నగరంలోని సాయి హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న కాపవరం గ్రామానికి చెందిన కాపారపు నాగబాబు, కనుపూరు గ్రామానికి చెందిన కూర్మదాసు శ్రీనివాస్‌ను ఎంపీ భరత్ పరామర్శించారు. కాపారపు నాగబాబు కుడి కాలు తొలగించారు. కూర్మదాసు శ్రీనివాస్ కాలికి సోమవారం చికిత్స చేయనున్నట్టు ఆసుపత్రి వైద్యుడు కురుకూరి విజయ్‌కుమార్ ఎంపీ భరత్ కు తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి నుంచి మల్లేపల్లి వచ్చే జాతీయ రహదారిపై ఇండియన్ ఆయిల్ బంకు ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఒక ప్రైవేట్ బస్సు ముందు వెళు తుండగా బస్సు వెనక నెమ్మదిగా వస్తున్న కారును కారు వెనుక వస్తున్న ఐచర్ వ్యాన్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం బస్సు వెనుక భాగంలోకి దూసుకుపోయింది. దీంతో కారు ముందు, వెనక భాగాలు నుజ్జునుజ్జయ్యాయి. స్థానికులు బస్సు కింద ఇరుక్కున్న కారుని చాకచక్యంగా బయటకు లాగి, క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న విశాఖ పట్నానికి చెందిన భార్యాభర్తలతో పాటు చిన్న పాపకు గాయాల య్యాయి. కాగా కారును వెనుక నుంచి ఢీకొన్న ఐచర్ వ్యాను డివైడర్ పైకి దూసుకుపోయింది. ప్రమాద సంఘటన స్థలానికి సిఐ సూర్యఅప్పారావు ఎస్ఐ వై గణేష్ కుమార్ పరిశీలించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం తాళ్ళరేవు జాతీయ రహదారి 216 బైపాస్‌పై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు స్థానిక సూర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు. అనంతరం 108లో కాకినాడ తరలించారు. క్షతగాత్రుడు కాకినాడ రమణయ్య పేటకు చెందిన గొట్టు ముక్కల త్రిమూర్తులుగా గుర్తించారు.

పోలీసుల అదుపులో నిందితుతులు, గంజాయి

గంజాయి స్వాధీనం యువకుల అరెస్ట్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం మండలం అన్నంపల్లి గ్రామం అక్విడెక్ట్ వద్ద ఆరుగురు యువకుల నుంచి 23 కేజీల గంజాయిని ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇవి.. అన్నంపల్లి గ్రామం అక్విడేక్ట్ వద్ద నక్కా మధు, మాకే అబ్బులు , కొండేపూడి సిద్ధార్థకుమార్, మోకా చంటి , మోకా శ్రీనివాసరావు, పెనుమాల విజయ్ కుమార్‌లు చెడు వ్యసనాలకు బానిసలై గంజాయి తాగుతూ, చుట్టు పక్కల గ్రామాల్లో అమ్ముతారు. వీరంతా నర్సీపట్నం దగ్గరలో గంజాయిని కొనుగోలు చేసుకుని ఆదివారం అన్నంపల్లి గ్రామం అక్విడేక్ట్ వద్ద గంజాయి సమానంగా పంచుకుని విక్రయి ంచుకుందామని ప్రయత్నిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు 23 కేజీల గంజాయిని, 4 మోటార్ సైకిళ్లు, 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

దాడులు చేస్తున్న అధికారులు

మాంసం,చేపల దుకాణాలపై దాడి

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక మార్కెట్ లో గల మాంసం, చేపల దుకాణాలలో తూకాల్లో తేడా వస్తోందని వెటర్నరీ, పంచాయితీ ముద్రలు కూడా విక్రేతలే స్వయంగా ముద్రించుకుంటున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో కొత్తపేటలోని చికెన్, మటన్, చేపల దుకాణాలపై విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. రాజమహేంద్రవరం విజిలెన్స్ ఎస్‌పి. పివి.రవి కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ అధికారులు మూడు బందాలుగా ఏర్పడి 19 చికెన్, మటన్, చేపల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఏడు షాపుల్లో ఒకొక్క ఎలక్ట్రానిక్ కాటాలకు, ఒక షాపులో రెండు ఎలక్ట్రానిక్ కాటాలకు స్టాంపింగ్ లేకపోవడాన్ని గుర్తించి తొమ్మిది కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ కార్యాలయం ఇన్‌స్పెక్టర్ రమేష్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు పుస్తకాల అందజేత

ప్రజాశక్తి-కొత్తపేట

కవి, రచయిత, సాహిత్య విమర్శకులు కొత్తపేట కళాసాహితి ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు తన జీవితకాలంలో సేకరించిన సుమారు మూడువేల పుస్తకాలను రాజోలుకు చెందిన దళిత చైతన్య వేదిక ద్వారా రాజోలు పరిధిలోని వివిధ గ్రంథాలయాలకు అందజేశారు. తన తదనంతరం ఈ పుస్తకాలు భవిష్యతరాలవారికి చెందాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాననీ, ఈ పుస్తకాల సంరక్షణ విషయంలో తన సతీమణి సుశీల సహకారం మరవలేదనిదని సుబ్బారావు అన్నారు. సుబ్బారావుగారి ఆశయాల ఆకాంక్షల స్ఫూర్తితో ఈ గ్రంథాలన్నింటిని స్థానిక గ్రంథాలయాలకు పంచుతామని రాజోలు దళిత చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల మురళీ కష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వికెవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సబ్బితి అరుణ్ కుమార్, ప్రియదర్శినీ బాలవిహార్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్, దళిత చైతన్య వేదిక కార్యవర్గ సభ్యులు సోడదాసు బాబూరావు, సోడదాసు రామారావు, బత్తుల సరస్వతి రావు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పెద్దాపురం డి.ఎస్.పి మురళీమోహన్

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - గండేపల్లి

చెడు వ్యసనాలకు లోనై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని పెద్దాపురం డి.ఎస్.పి సుంకర మురళి మోహన్ విద్యార్థులకు సూచించారు. సూరంపాలెం గ్రామంలోని 19 హాస్టళ్లను తనిఖీ చేసి ఆదిత్య, ప్రగతి కళాశాలల్లో చదు వుతూ బయట ఉంటున్న విద్యార్థులకు పెద్దాపురం డి.ఎస్.పి సుంకర మురళీ మోహన్ కౌన్సిలింగ్ నిర్వహించి, జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, ఎస్ఐ వై గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంఆ డిఎస్‌పి మురళీమోహన్ మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని, వ్యయ ప్రయాసలకోర్చి మిమ్ములను ఇక్కడ చదివిస్తున్నారని, దానిని దృష్టి లో పెట్టుకుని మీరంతా కష్ట పడి చదువుకుని మీ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థులు ఎవరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని, కొంతమంది స్టూడెంట్స్ గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకున్నారని, చెడు దోవ పట్టవద్దని సూచించారు. కళాశాల వద్ద గాని బయట గాని అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే పెద్దాపురం డిఎస్‌పి 9490760768, సిఐ జగ్గంపేట 9440796529, ఎస్ఐ గండేపల్లి 9440904841, గాని ఎస్ఇబి టోల్ ఫ్రీ నెంబర్ 14500 లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబ డతాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్దాపురం ఇన్స్పెక్టర్ ఎస్‌కె అబ్దుల్ నబీ, గండేపల్లి ఎస్ఐ వై. గణేష్ కుమార్, జగ్గంపేట ఎస్ఐ సిహెచ్ విద్యా సాగర్, కిర్లంపూడి ఎస్ఐ టి. రఘునాథ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పదిలో నూరు శాతం ఫలితాల సాధనే లక్ష్యం

- ప్రజాశక్తితో జిల్లా విద్యాశాఖాధికారి అన్నపూర్ణ

ముఖాముఖి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ మరింత పెంచేందుకు కృషి చేస్తున్నామని, విద్యా ర్థులను సరైన మార్గంలో పయనింపజేసేందుకు పక్కా ప్రణాళికతో విద్యా వ్యవస్థలో ప్రభుత్వం సమూల మార్పులు తీసుకొచ్చిందని జిల్లా విద్యా శాఖాధికారి కెవిఎస్ వివిఎస్ అన్నపూర్ణ అన్నారు. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తి ముఖాముఖిలో పలు అంశాలను వెల్లడించారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏ విధంగా ఉంటుంది.?

విద్యార్థి భవిష్యత్‌కు పదో తరగతి తొలి మెట్టు. ఈ తరుణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నాం. అవసరమైన కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తాం. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణను అందిస్తున్నాం. ప్రభుత్వం అందించిన స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేసి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ సంఖ్య పెంచుతాం. పరీక్షలను అత్యంత కట్టు దిట్టంగా నిర్వహిస్తాం. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేస్తాం.

జిల్లాలో ఎన్ని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.?

కాకినాడ జిల్లా వ్యాప్తంగా 136 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు జరగను న్నాయి. ఇందులో బి-కేటగిరీలో 99, సి-కేటగిరీలో 37 కేంద్రాలు ఉన్నాయి. 29,994 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అన్ని సౌకర్యాలను సిద్ధం చేస్తున్నాం.

యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారా.?

సమ్మెటివ్ పరీక్షల అనంతరం విద్యా ర్థులను, పాఠశాలలను, మండ లాలను గ్రేడులుగా విభజించాము. ఉదయం 9గంటల నుంచి పాఠశా లలు ప్రారంభమవుతాయి.100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నాం. సబ్జెక్టులు, మండలా లవారీగా సమీక్షలు, తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహిస్తున్నాం.

ప్రభుత్వ బడుల బలోపేతానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు.?

ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. నాడు-నేడు కార్య క్రమంలో భాగంగా సర్కారు బడుల రూపురేఖలు మారాయి. ఇప్పటికే తొలిదశ పూర్తి కాగా రెండో విడత పనులు కొనసాగుతున్నాయి. సుమారు రూ.69 కోట్లతో 882 పాఠశాలల్లో వివిధ పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో కార్పొరేట్ తరహాలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. హెచ్‌ఎంలు ప్రతి 15 రోజుల కోకసారి తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించాలి. ప్రతి వారం ఉపా ధ్యాయులతో హెచ్‌ఎం సమీక్షించడం తప్పనిసరిగా ఉండాలి.

అంబేద్కరీయులంతా బుద్ధిస్ట్ అసోసియేషన్‌లో చేరాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

అంబేద్కరీయులంతా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అసోసియేషన్ లో చేరాలని ఉమ్మడి అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కాశి జానకి రాముడు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియాను తాళ్లరేవు మండలంలో పటిష్టం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కాశి జానకి రాముడు తెలిపారు. తాళ్లరేవు మండల శాఖ ఆవిర్భావ సమా వేశం స్థానిక అంబేద్కర్ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు గుత్తాల శ్రీరాములు, పంతగడ్డ రాంప్రసాద్, జక్కల ప్రసాద్ బాబు, ఎన్.వి అబ్బులు, వడ్డి ఏడు కొండలు, మోపూరి వెంకటేశ్వరరావు, కాశి లక్ష్మణస్వామి మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కోరుకునే వారంతా అసోసియేషన్ లో చేరాలని కోరారు. ఈ సందర్భంగా తాళ్లరేవు మండల బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పినిపే నాగేంద్రరావు, దడల రామకష్ణ ఎన్నికయ్యారు.

యానాం వార్తలు

పిడబ్ల్యుడి అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి

పిడబ్ల్యుడి ఇంజినీర్లు వైఖరి మార్చుకోవాలి...

సాగు,తాగు నీటి ఎద్దడినివారణకు చర్యలు : పుదుచ్చేరి ఎస్ఇ భాస్కరన్

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గత బడ్జెట్లో కేటాయించిన కోట్లాది రూపాయిల నిధులు పనులు నిర్వహించక పోవడంతో అవి వెనుకకు మళ్లడంపై పుదుచ్చేరి పిడబ్ల్యుడి సూపరిండెంట్ ఇంజనీర్ భాస్కరన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ఆర్ఎఒ ఛాంబర్లో సాగు, తాగునీటి ఎద్దడికి తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు, పిడబ్ల్యుడి శాఖాపరంగా చేపట్టిన జరుగుతున్న పలు నిర్మాణాలపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్, ఆర్ఎఒ మునిస్వామి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత బడ్జెట్లో వివిధ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయిలు నిధులు మంజూరుచేసినా పనులు చేయకుండా ఆ నిధులను వెనుకకు పంపడం ఏమిటని ఇంజనీర్లు భాస్కర్, నాగరాజు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్థానిక రాజకీయనాయకులు కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారని ప్రతి పనిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే గొల్లపలి శ్రీనివాస్ అశోక్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పనులు పూర్తి అయ్యేవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందరమూర్తిని యానాంలో ఉంచాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన భాస్కరన్ పిడబ్ల్యుడి పరంగా చేసే ప్రతి పనిని స్థానిక శాసనసభ్యుడు, ఆర్ఎఒ దృష్టికి తీసుకుని వెళ్ళే చేయాలని స్పష్టంగా ఆదేశించారు. దరియాలతిప్ప ఆయకట్టు పరిధిలోని పంటపొలాలకు గత కొద్దిరోజులుగా సాగునీరు అందని పరిస్థితుల్లో పంటపొలాలు ఎండిపోతున్నాయని ఈ నేపథ్యంలో రైతులు ధర్నాకు దిగారని సమావేశంలో చర్చించారు. తక్షణం సాగునీటి ఎద్దడి నివారణతో పాటు ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పొన్న వాహనంపై మీసాల వెంకన్న

యానాంలో కొలువై ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా 13వ రోజు ఆదివారం రాత్రి పొన్న వాహనంపై గ్రామోత్సవం నిర్వహిచారు. వాహనదారులు కాపగంటి సూర్య ప్రకాశరావు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంఎల్ఎ అశోక్ పొన్న వాహనాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఆర్ఏఓ మునిస్వామి, డిటి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కె రామకృష్ణ, ఎస్పీ రఘునాయిగన్, ఎస్ఐ శేరు నూకరాజు పాల్గొన్నారు.

నేడు రథోత్సవం

యానాంలోని మీసాల వెంకన్న కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా సోమ వారం రథోత్సవం జరగనుంది. శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చిన్న రథంపై పురవీధుల్లో ఊరేగించిన అనంతరం స్థానిక కె జంక్షన్ నుంచి న్యూ బస్టాండ్ వరకు రథోత్సవం నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తు న్నారు. సోమవారం జరగబోయే మీసాల వెంకన్న రథోత్స వంలో యానాం, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎలఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు.

వరుపుల రాజా మృతికి ఎంఎల్ఎ నివాళి

తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి మాజీ ఛైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల రాజా గుండెపోటుతో మరణించడంతో రాజా స్వగ్రామంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆదివారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

వరుపుల రాజా భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ అశోక్

రెవెన్యూ అవుట్ సోర్సింగ్ టైపిస్టుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద గల రెవెన్యూ ఆసోషియేషన్ భవనంలో ఆదివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రెవెన్యూ అవుట్ సోర్సింగ్ టైపిస్టుల నూతన కార్యవర్గంను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు సూరిబాబు సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షునిగా అమలాపురం ఆర్‌డిఒ కార్యాలయం టైపిస్ట్ బి.వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షులు ఐ.సత్యదేవ్, జనరల్ సెక్రటరీ భాస్కరరావు, ట్రెజరర్ ధర్మరాజు, వైస్ ప్రెసిడెంట్-1 టి.దుర్గా ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్-2 కె.రోజారమణి, ఆర్గనైజ్ సెక్రటరీ రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్-1 పి. మేరీకుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్-2 జి.హరిప్రసాద్, అమలాపురం డివిజన్ ఇంచార్జ్ యల్.రామకృష్ణ, కొత్తపేట డివిజన్ ఇంచార్జ్ యస్.సతీష్ కుమార్, రామచంద్రపురం డివిజన్ ఇంచార్జ్ సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గంకు రాష్ట్ర రెవెన్యూ జెఎసి ఛైర్మన్ విఎస్.దివాకర్ ఇతర టైపిస్టు అభినందనలు తెలియచేశారు.

ఎన్నికైన నూతన కార్యవర్గ ం

అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు వెల్లువెత్తాయి. ఆదివారం పెనుమంట్ర గ్రామానికి చెందిన వెంకటరతయ్య, కృష్ణవేణి దంపతులు రూ.25 వేలు, బయ్యనగూడెం చెందిన సూరిబాబు రూ.10 వేలు, పొదలాడకు చెందిన ఎం.చంద్రశేఖర్ రూ.10 వేలు, రావులపాలెంకు చెందిన జి సతీష్, శిరీష దంపతులు రూ.10 వేలు, నరసాపురానికి చెందిన పి. వెంకట్రావు రూ.10 వేల విరాళం అందించారు. ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు పెనుమత్స సురేష్ రాజు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ర్యాలీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకు ఆదివారం రావులపాలెం గ్రామానికి చెందిన కర్రి వెంకటేశ్వరరెడ్డి, లీల రుక్మిణి దంపతులు అన్నదాన పథకానికి రూ.11,116 ఇఒ కృష్ణ చైతన్యకు అందజేశారు. **మామిడికుదురు** అప్పనపలి బాల బాలాజీ దేవస్థానం శాశ్వత అన్నదాన నిధికి ఆచంట మండలం వల్లూరుకు చెందిన మానేపల్లి వెంకట లింగం నాగమ్మ, సూర్యనారాయణ బంగారమ్మ, మానేపల్లి లక్ష్మీ, పులేటికుర్తి గంగయ్య మాణిక్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మానేపల్లి సత్యనారాయణ ఆదివారం రూ.50 వేలు విరాళం అందజేసినట్లు ఇఒ ఎమ్‌కెటి.నాగ వర ప్రసాద్ తెలిపారు. శివకోటి వాసులు వింజమూరి రామానుజాచార్యులు జ్ఞాపకార్థం వారి భార్య అలివేలు మంగాతాయారు కుటుంబ సభ్యులు రూ. 25 వేలు విరాళం ఇచ్చినట్లు ఇఒ తెలిపారు.

టేబుల్స్, గ్లాసులు బహూకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శ్రీ శంగార వల్లభ స్వామి ఆలయంలో యాత్రికులకు భోజన సదుపాయాలకు ఉపయోగపడే 10 భోజన టేబుల్స్, 250 గ్లాసులు కిర్లంపూడి మండలం వీరవరం గ్రామానికి చెందిన పి వరప్రసాద్ ఆలయ ఈవో పులి నారాయణమూర్తికి అందజేశారు.

వైసిపి పాలనలో 50 ఏళ్లు వెనక్కి

ప్రజాశక్తి -కరప

వైసిపి పాలనలో రాష్ట్రాన్ని 50 సంవత్సరాల వెనక్కి తీసుకువెళ్లారని మాజీ ఎంఎల్ఏ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి అన్నారు. నడకుదురు గ్రామంలో ఆదివారం ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తితో కలిసి ఆమె నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధిని గాడిలోపెట్టే సత్తా చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. టీడీపీ నేత, ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వరుపుల రాజా హఠాన్మరణానికి చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాజా మతి పార్టీకి తీరని లోటని వారు అన్నారు. రాజా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, బుంగా సింహాద్రి, పిల్లి రాముడు, యాసలపు విష్ణుమూర్తి, చీపురుపల్లి జయేంద్రబాబు, అనిమిరెడ్డి వెంకట రమణ, మల్లువలస విష్ణు చక్రం, పోతల గోవింద్, రాయుడు నాని, ముమ్మిడి అర్జునరావు, పంపన కన్నారావు, బొజ్జ భవానీ సాంబశివరావు, పెమ్మాడి శ్రీను, మాత అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోతో ఆత్మవిశ్వాసం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

తైక్వాండోలో శిక్షణ పొందడం వలన ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా వాకర్స్ కోఆర్డినేటర్ అడబాల రత్న ప్రసాద్ అన్నారు. బోట్ క్లబ్ ఉద్యానవనంలో ఇటీవల జిల్లా క్రీడా మైదానంలో జరిగిన ట్రైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆయన అభినందించారు. వాకర్స్ సంఘ కార్యదర్శి దాసరి శ్రీధర్ మాట్లాడుతూ విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఇటువంటి క్రీడా సంస్థలలో శిక్షణ పొందాలని అన్నారు. తైక్వాండో కోచ్ డి. సతీష్ మాట్లాడుతూ తమ పరిమళ టైక్వాండో క్లబ్ ద్వారా 24 మంది పోటీలలో పాల్గొనగా ఏడుగురికి స్వర్ణ, ఆరుగురికి రజిత, ఐదుగురు కాంస్య పథకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు, తల్లిదండ్రులు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

1500 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెదపూడి

జి.మామిడాడలో నల్లమిల్లి వెంకటరెడ్డి, భాస్కర లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నల్లమిల్లి వెంకటరెడ్డి, భాస్కరలక్ష్మి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్ట్, రోటరీ క్లబ్ నుంచి మండలంలోని గ్రామాల్లో ప్రతి ఏడాది మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామ న్నారు. శిబిరంలో సుమారు 1500 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 98 మందికి క్యాటరాక్స్ ఆపరేషన్లు చేయడానికి రాజానగరం జిఎస్ఎల్ ఆస్పత్రికి తరలించారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ సిని హీరో సుభాష్ రెడ్డి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. 378 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. వారికి ట్రస్ట్ చైర్మన్ . బుచ్చిరెడ్డి ఉచితంగా కళ్ల జోళ్లు పంపిణీ చేయనున్నారు. శిబింరలో వివిధ రకాల వైద్య నిపుణులు వాడ్రేవు రవి, శ్రీరామచంద్రుడు, హర్షవర్ధన్, ఓబుల్ రెడ్డి, భార్గవి. గౌతమ్ ప్రవీణ్, సత్తి వెంకటరెడ్డి, దుర్గాప్రసాద్ బీమాల, ఎస్. వెంకటరెడ్డి, శిశిర రెడ్డి, నాగమల్లికారెడ్డి, నీహారిక, జలగం ప్రత్యూష, రాజు, రవిచంద్ర, సంధ్యారాణి, తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కోస్తా ఆంధ్రారెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి త్రినాథ్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు తాడి చంద్రశేఖరెడ్డి, కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు నల్లమిల్లి గణేష్ సత్య వెంకటరెడ్డి, కార్యదర్శి లచ్చుబాబు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కుమార్ యాదవ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీని నియంత్రణలో ఉంచకపోతే పక్షవాతం, గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. నేడు మానసిక ఒత్తిడి వల్ల 40ఏళ్ల లోపు వయసుగల వారు కూడా బీపీకి గురవుతున్నారన్నారు. ఆందోళన, ఒత్తిడి, కోపతాపాలు, నిరాశకు గురి కారాదని డాక్టర్ యాదవ్ తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

వాతావరణ మార్పులతో అధికంగా జ్వరాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రోజురోజుకి పెరుగుతున్న ఎండలు, ఉదయం కురుస్తున్న మంచు తదితర కారణాలతో పలువురు గొంతు నొప్పి, రొంప, జ్వరాలతో బాధపడు తున్నం దున అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సువర్ణ రాజు సూచించారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఇన్ఫెక్షన్ లక్ష ణాల వలన దగ్గు ఎక్కువ రోజులు ఉంటుం దన్నారు. జ్వరం కూడా త్వరితంగా నయం కాదని అన్నారు. వైద్యు లను సంప్రదించకుండా యాంటీబయాటిక్స్ మందులు వాడరాదన్నారు. సాధ్యమైనంత వరకు ఎండలో తిరగరాదని, కాచి చల్లార్చిన నీటిని తాగా లన్నారు. చల్లని పానీయాలు తీసుకోరాదని డాక్టర్ సువర్ణ రాజు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి దివ్య సముఖమునకు, అమలాపురం
I.A. No. 14/2023, O.S. No. 9/2023
Between:
బచ్చు శ్రీరామచంద్రమూర్తి -పిటీషనర్/వాది
AND
1. ఖండవిల్లి సుధాకర్
2. ఖండవిల్లి రాము
3. ఖండవిల్లి నాగరాజు
4. నేదునూరి ఏడుకొండలు
5. పలివెల శ్రీను @ దింపుల శ్రీను
6. బండారు మల్లికార్జున్ -ప్రతివాదులు
పేపరు ప్రకటన
పై నంబరు దావాలో O.S. No. 9/2023 లో I.A. No. 14/2023 లో బచ్చు శ్రీరామచంద్రమూర్తి గారు (పిటిషనర్/వాది) ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అమలాపురం నందు రెస్పాండెంట్స్/ ప్రతివాదులు అయిన ఖండవిల్లి సుధాకర్ మరియు ఇతరులపై దావా చేసియున్నారు. సదరు దావాలో రిప్రజెంటేటివ్ కెపాసిటీలో 1 to 5వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు పైన మరియు ఖండవిల్లివారిపేట, ముక్కామల గ్రామం, జాంబవన్ కుల సభ్యులుపై దావా చేసియున్నారు. సదరు దావాలోని సంగతులపై ఖండవిల్లివారిపేట, ముక్కామల గ్రామం, జాంబవన్ కుల సభ్యులకు ఏవిధమయిన అభ్యంతరములు ఉన్నచో వారు తమ అభ్యంతరాలను స్వయంగా గాని, ప్లీడరు గారు ద్వారా గాని తెలుపుకొనుటకు I.A. No. 14/2023 గా నంబరు పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కాబట్టి **ది. 10-3-2023న** వాయిదా రోజున కోర్టు నందు హాజరు అయ్యి మీరు కోరే పరిహారములు కోర్టు వారికి తెలియజేయవలెను. హాజరు కాని ఎడల మీరు పరోక్షముగా తీర్మానితులు అవుదురు.
వాయిదా: 10-03-2023
సమయం: ఉదయం 10.30 ని॥లకు
K.MALLAPARAJU
K.SASIDHARA SRIRAM
Advocates, Amalapuram
Cell: 9246635656, 9246832468

మహారాజశ్రీ పెద్దాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 357/2022
వాది: ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, పెద్దాపురం
ప్రతివాది: బొప్పే కృష్ణంరాజు
To:
బొప్పే కృష్ణంరాజు,
తండ్రి: సత్యనారాయణ,
డోరు నెం. 15-10-4,
తిమ్మరాజు పేట,
పెద్దాపురం (పెద్దాపురం మండలం)
వాది మీ పై కారు లోను బకాయి వసూలు నిమిత్తం దాఖలు చేసిన పై నెంబరు దావాలో మీరు **ది. 04-4-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీ వాదన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని దాఖలు చేసుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
దేవేంద్ర కుమార్ (జైన్)
వాది తరపు అడ్వకేట్
పెద్దాపురం, సెల్: 9848481071

CHANGE OF NAME
My Old Names are GHUGHULOTHU BHADRU and G.BHADRU, S/o. **GHUGHULOTHU DHARMA** (Father) and **GHUGHULOTHU BICHALI** (Mother), My changed/ New Name is **BHADRU GUGULOTHU,** S/o. **DHARMA GUGULOTHU** (Father) and **BICHALI GUGULOTHU,** D.No. 85-35-25, Flat No. 503, Bhavya Trinity Apartment, Near Morampudi Junction, V.L.Puram, Rajahmundry, Cell: 94851 90575.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సుముఖమునకు, అమలాపురం
O.S. 39/2023
Between:
రుద్రరాజు లక్ష్మి అండ్ అదర్స్ -వాదులు
Nil -ప్రతివాది
పేపరు ప్రకటన
రుద్రరాజు లక్ష్మి వగైరాలు అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు O.S. 39/2023 గా వారిని వారసులుగా Declare చేయమని కోర్టు నందు దావా చేసియున్నారు. వారి వాదనకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న **ది. 09-03-2023న** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వారి అభ్యంతరములను తెలుపవల సిందిగా శ్రీ కోర్టు వారు ఆదేశించియున్నారు.
వాయిదా: 09-03-2023
సమయం: ఉదయం 10.30 ని॥లకు
K.MALLAPARAJU
K.SASIDHARA SRIRAM
Advocates, Amalapuram
Cell: 9246635656, 9246832468

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S. No. 31/2022
మరియు
I.A. No. 1177/2022 in O.S. No. 31/2022
Between:
1. నల్లా శాంతకుమారి
2. నల్లా భూమిక రత్న
(మైనర్ రిప్రజెంటెడ్ బై మదర్/గార్డియన్ నెక్ట్ ఫ్రెండ్, నల్లా శాంతకుమారి
-వాదులు మరియు పిటిషనర్లు
AND
1. నల్లా సాంబశివరావు, తండ్రి: లేటు నల్లా గోవిందరాయుడు, 63 సం॥లు, రిటైర్డ్ ఎంప్లాయి, డోరు నెం. 27-12-42/4, ఎన్.జి.ఒ. కాలనీ, పట్టాభి గార్డెన్స్, మురళీనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విశాఖపట్నం - 530007.
2. నల్లా లక్ష్మీకుమారి, భర్త: నల్లా సాంబశివరావు, 58 సం॥లు, డోరు నెం. 27-12-42/4, ఎన్.జి.ఒ. కాలనీ, పట్టాభి గార్డెన్స్, మురళీనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విశాఖపట్నం - 530007.
3. నల్లా రవి సునీల్, తండ్రి: నల్లా సాంబశివరావు, 36 సం॥లు, ప్రయివేటు ఉద్యోగి, డోరు నెం. 27-12-42/4, ఎన్.జి.ఒ. కాలనీ, పట్టాభి గార్డెన్స్, మురళీనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విశాఖపట్నం - 530007.
4. నల్లా తిరునాథ సత్యనారాయణ, తండ్రి: లేటు నల్లా గోవిందరాయుడు, 76 సం॥లు, రిటైర్డ్ ప్రయివేటు ఉద్యోగి, డోరు నెం. 37-16-69/2, ఎన్.జి.ఒ. కాలనీ, పట్టాభి గార్డెన్స్, మురళీనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విశాఖపట్నం - 530007.
5. నల్లా విశ్వసాయి కిరణ్, తండ్రి: నల్లా తిరునాథ సత్యనారాయణ, 42 సం॥లు, వ్యాపారం, డోరు నెం. 37-16-69/2, ఎన్.జి.ఒ. కాలనీ, పట్టాభి గార్డెన్స్, మురళీనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విశాఖపట్నం - 530007.
6. బొలిశెట్టి రమాదేవి, భర్త: బొలిశెట్టి సూర్యనారాయణమూర్తి, 38 సం॥లు, గృహిణి, డోరు నెం. 2-80, మగటపల్లి, మామిడికుదురు మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533248.
-ప్రతివాదులు మరియు రెస్పాండెంట్లు
ప్రకటన
పై నెంబరు దావాలోను, మరియు పిటిషన్‌లోను 3వ ప్రతివాది మరియు 3వ రెస్పాండెంటు, 6వ ప్రతివాది మరియు 6వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా పంపిన సమన్లు మరియు నోటీసులు అందని కారణం చేత శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం 3, 6 ప్రతివాదులు మరియు రెస్పాండెంట్లు అయిన మీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు పై నెంబరు దావా మరియు పిటిషన్ ది. 21-3-2023వ తేదీకి పై కోర్టు వారి ముందు వాయిదా ఉన్నది.
కావున 3వ మరియు 6వ ప్రతివాదులు/ రెస్పాండెంట్లు అయిన మీరు **ది. 21-03-2023వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ముందు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి, సదరు దావా మరియు పిటిషన్‌లో మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొన వలెనని, లేనియెడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు మీరు బాధ్యులు అగుదురని యిందుమూలముగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులను అనుసరించి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
పొన్నాడ సూర్యారావు, రాజోలు
జి.బి.రవితేజ, అమలాపురం
రాజోలు వాదులు/ పిటిషనర్స్ తరపున
ది.03-3-2023 న్యాయవాదులు